ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 27.11.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ ఉదయం దృశ్య మాధ్యమం ద్వారా భారత అంతరిక్ష స్టార్టప్ స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్‌ను ప్రారంభిస్తారు.

2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి రెండు రోజుల పాటు ఒడిశా , ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో పర్యటిస్తారు.

3. హాంకాంగ్ , తాయ్ పో జిల్లాలోని వాంగ్ ఫక్ కోర్టు హౌసింగ్ కాంప్లెక్స్ లో జరిగిన అగ్నిప్రమాదంలో 44 మంది మరణించగా, మరో 279 మంది ఆచూకీ తెలియడం లేదు.

4. 2030లో జరగనున్న కామన్వెల్త్ సెంటినరీ క్రీడల నిర్వహణకు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది.

## REV. PM SKYROOT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఉదయం 11 గంటలకు దృశ్య మాధ్యమం ద్వారా భారత అంతరిక్ష స్టార్టప్ స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్‌ను ప్రారంభిస్తారు. ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టగల సామర్థ్యం కలిగిన స్కైరూట్ మొట్టమొదటి ఆర్బిటల్ రాకెట్ విక్రమ్- Iని కూడా ప్రధానమంత్రి ఆవిష్కరి స్తారు. ఈ అత్యాధునిక సౌకర్యం ప్రతి నెలా ఒక ఆర్బిటల్ రాకెట్‌ను నిర్మించగల సామర్థ్యంతో పలు ప్రయోగ వాహనాలను రూపొందించడం , అభివృద్ధి చేయడం, సమగ్రపరచడం, పరీక్షించడం కోసం దాదాపు 2 లక్షల చదరపు అడుగుల వర్క్ స్పేస్‌ను కలిగి

ఉంటుంది. స్కైరూట్ అనేది మన దేశంలోని ప్రముఖ ప్రైవేట్ అంతరిక్ష సంస్థ . దీనిని పవన్ చందన, భరత్ ఢాకా స్థాపించారు . ఇద్దరూ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ పూర్వ విద్యార్థులు, ఇస్రో మాజీ శాస్త్రవేత్తలు వ్యవస్థాపకులుగా ఉన్నారు. నవంబర్ 2022లో, స్కైరూట్ సబ్-ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-ఎస్‌ను ప్రయోగించింది . అంతరిక్షంలోకి రాకెట్‌ను ప్రయోగించిన మొదటి భారతీయ ప్రైవేట్ కంపెనీగా అవతరించింది. ప్రైవేట్ అంతరిక్ష సంస్థల వేగవంతమైన పెరుగుదల గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన పరివర్తనాత్మక సంస్కరణల విజయానికి ఇది నిదర్శనం.

**NSD**

## PREZ - ODISHA/UP VISIT

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి రెండు రోజుల పాటు ఒడిశా , ఉత్తరప్రదేశ్ లలో పర్యటిస్తారు. ఈరోజు భువనేశ్వర్‌లో ఒడిశా శాసనసభ సభ్యులను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తారు. రేపు లక్నోలో జరిగే బ్రహ్మా కుమారీల 2025-26 వార్షిక ఇతివృత్తం , ప్రపంచ ఐక్యత, విశ్వాసం కోసం ధ్యానం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొంటారు. అదే రోజు , భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వజ్రోత్సవ ముగింపు వేడుకల కార్యక్రమంలో పాల్గొంటారు. లక్నోలో జరిగే 19వ జాతీయ జాంబోరీలో ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు.

**NSD**

### PM AMBEDKAR UNESCO

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పారిస్‌లోని యునెస్కో ప్రధాన కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతిమను ఆవిష్కరించడం గర్వంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. డాక్టర్ అంబేద్కర్‌కు, రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పాత్రకు ఇది సముచితమైన నివాళి అని సోషల్ మీడియా పోస్టులో ప్రధాని పేర్కొన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఆలోచనలు , ఆశయాలు అసంఖ్యాక ప్రజలకు శక్తిని, ఆశలను ఇస్తాయని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

**NSD**

### PREZ- SUPREME COURT

భారత రాజ్యాంగం - జాతీయ ఇతిహాసం, దాని నిబంధనలను పాటించడం ప్రతి ఒక్కరి విధి

అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. నిన్న న్యూఢిల్లీలో సుప్రీంకోర్టు నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఉద్దేశించి రాష్ట్రపతి ఈ విషయం చెప్పారు. పిల్లలకు కూడా రాజ్యాంగం గురించి అవగాహన కల్పించాలని ఆమె కోరారు.

బైట్ ... రాష్ట్రపతి

**NSD**

**CABINET DECISIONS**

'సింటర్డ్ రేర్ ఎర్త్ పర్మినెంట్ మాగ్నెట్స్ తయారీని ప్రోత్సహించేందుకు 7 వేల 280 కోట్ల రూపాయలు వెచ్చించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీని ద్వారా ఏడాదికి 6 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ కేంద్ర సమాచార, ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్ ... విద్యుత్ వాహనాలు , పునరుత్పాదక ఇంధనం, ఎలక్ట్రానిక్స్ ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో ఈ మాగ్నెట్స్ ముఖ్యమైనవని తెలిపారు.

**S/B ... VAISHNAV**

పుణె మెట్రో రైలు ప్రాజెక్ట్ రెండవ దశకి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపిందని మంత్రి చెప్పారు. ఈ ప్రాజెక్ట్ ఐదు సంవత్సరాల లోపు దాదాపు 9 వేల 857 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పూర్తవుతుందని అశ్విని వైష్ణవ్ చెప్పారు.

**NSD**

## HONG KONG FIRE

హాంకాంగ్, తాయ్ పో జిల్లాలోని వాంగ్ ఫక్ కోర్టు హౌసింగ్ కాంప్లెక్స్ లో జరిగిన అగ్నిప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 44కి పెరిగింది. మరో 279 మంది ఆచూకీ తెలియడం లేదు . నిన్న రాత్రి ఈ భవన సముదాయానికి మరమ్మతులు చేస్తున్నారు. ఈ పనుల కోసం వెదురు బొంగులు వినియోగించడంతో ప్రమాద తీవ్రత పెరిగిందని.. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించిందని అధికారులు తెలిపారు. మంటలను అదుపు చేయడానికి 800 మందికి పైగా అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి తరలించినట్లు అగ్నిమాపక అధికారులు వెల్లడించారు . - హాంకాంగ్ ముఖ్య పరిపాలనాధికారి జాన్ లీ

మాట్లాడుతూ... మంటలు ఇప్పుడు అదుపులోకి వస్తున్నాయని చెప్పారు. గృహ సముదాయం ఎనిమిది బ్లాక్‌లుగా ఉందని , దాదాపు 2 వేల అపార్ట్‌మెంట్లలో 4 వేల 800 మంది నివసిస్తున్నారని తెలిపారు.

**NSD**

## VP- CWG 2030

2030లో జరగనున్న శతజయంతి కామన్వెల్త్ క్రీడలు నిర్వహణకు ఆతిథ్య నగరంగా అహ్మదాబాద్ ను అధికారికంగా ఖరారు చేశారు. 2010లో ఢిల్లీలో కామన్వెల్త్ క్రీడలు నిర్వహించిన తర్వాత, దాదాపు రెండు దశాబ్దాల అనంతరం భారత్‌కు దక్కిన అతిపెద్ద ప్రపంచ క్రీడా పోటీ ఇదే కావడం విశేషం. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని గ్లాస్గోలో జరిగిన జనరల్ అసెంబ్లీలో 74 కామన్వెల్త్ దేశాల ప్రతినిధులు ఈ నిర్ణయాన్ని ఆమోదించారు. 2036లో ఒలింపిక్ ఆతిథ్యం ఇవ్వాలనే దేశం ఆశయాన్ని కూడా ఈ నిర్ణయం బలోపేతం చేసింది.

అహ్మదాబాద్‌లో 2030లో జరిగే శతాబ్ది కామన్వెల్త్ క్రీడల ఆతిథ్య బిడ్‌ను భారతదేశం గెలుచుకోవడం పట్ల ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ మైలురాయి దేశ క్రీడా పర్యావరణ వ్యవస్థ సమిష్టి బలం , ప్రతిభ, స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ఉప రాష్ట్రపతి సామాజిక మాధ్యమ పోస్ట్‌లో తెలిపారు. ప్రపంచ క్రీడలలో మన దేశానికి పెరుగుతున్న స్థాయి, క్రీడాకారులు, కోచ్‌లు, నిర్వాహకుల అచంచల అంకితభావానికి ఇది నిదర్శనమని అన్నారు.

2030 లో అహ్మదాబాద్‌లో కామన్వెల్త్ క్రీడలను నిర్వహించే బిడ్‌ను భారత్ గెలుచుకోవడం పట్ల ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ పోస్ట్‌లో హర్షం వ్యక్తం చేశారు.

2030 కామన్వెల్త్ క్రీడల ఆతిథ్య హక్కులను అహ్మదాబాద్‌కు ఇవ్వాలని కామన్వెల్త్ క్రీడ తీసుకున్న నిర్ణయం దేశానికి ప్రతిష్టాత్మకమైన క్షణం అని , 2047 నాటికి క్రీడా శక్తి కేంద్రంగా మారడానికి ఇది కృషి చేస్తోందని కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ అన్నారు.

**NSD**

**PM - MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈనెల 30వ తేదీ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 128వ సంచిక. ఈ కార్యక్రమానికి సంబంధించి తమ ఆలోచనలను, సూచనలను ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 1800-11-7800, నరేంద్ర మోడీ యాప్ లేదా మైగవ్ ఓపెన్ ఫోరం ద్వారా ఆన్‌లైన్‌లో పంచుకోవచ్చు. ప్రజలు – 1-9-2-2 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి, SMSలో వచ్చిన లింక్‌ను అనుసరించి ప్రధానమంత్రికి నేరుగా తమ సూచనలను ఈ నెల 28వ తేదీ వరకు తెలియజేయవచ్చు.

**NSD**

**AADHAAR:**

ఆదార్ డేటా బేస్ లో ఖచ్చితత్వాన్ని పాటించే క్రమంలో యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటి ఆఫ్ ఇండియా UIDAI దేశ వ్యాప్తంగా 2 కోట్లకు పైగా మరణించిన వ్యక్తుల ఆధార్ నంబర్లను తొలగించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు రిజిస్ట్రర్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి ఈ సమాచారాన్ని సంస్థ సేకరించిందని ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇప్పటిదాకా ఒకరికి కేటాయించిన ఆదార్ నంబర్ ను మరొకరికి కేటాయించడం జరగలేదని తెలిపింది. ఒక వ్యక్త మరణించినట్లైతే ఆ వ్యక్తి ఆదార్ నంబర్ ను తొలగించడం ద్వారా వ్యక్తి గుర్తింపును దుర్వినియోగం చేసి మోసాలకు పాల్పడి సంక్షేమ పథకాల లబ్దిని పొందకుండా చేయవచ్చని తెలిపింది. కుటుంబంలో ఎవరైనా మరణిస్తే సంబంధిత వ్యక్తి అధికార మరణ ధృవీకరణ పత్రాన్ని కుటుంబ సభ్యులు మై ఆదార్ పోర్టల్ ద్వారా పొందుపరచాలని విజ్ఞప్తి చేసింది.

**NSD**

**MEA INDO-RUSSIA ANNUAL SUMMIT**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఏడాది డిసెంబర్‌లో భారత్ కు రానున్న నేపధ్యంలో భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశానికి సన్నాహాలు జరుగుతున్నాయని విదేశాంగ

మంత్రిత్వ శాఖ తెలిపింది. న్యూఢిల్లీలో నిన్న జరిగిన విలేకరుల సమావేశంలో ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ... పర్యటన తేదీలను త్వరలో ప్రకటిస్తామని , ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి ఇరు దేశాలు కృషి చేస్తున్నాయని అన్నారు. గత వారం , విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ వార్షిక భారత్-రష్యా శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావడానికి ముందు మాస్కోలో పుతిన్‌ను కలిశారు . ప్రాంతీయ , ప్రపంచ పరిణామాలపై ఇ రువురు నాయకులు అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సంవత్సరం చివరిలోపు అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు రష్యా చురుగ్గా ఏర్పాట్లు చేస్తోందని క్రెమ్లిన్ తెలిపింది.

**NSD**

**SHUKLA MP-I 27.11.2025**

**PREZ - ODISHA/UP VISIT**

President Droupadi Murmu will be on a two-day visit to Odisha and Uttar Pradesh beginning today. She will address the members of the Odisha Legislative Assembly at Bhubaneswar today. President will grace the launch ceremony of the Brahma Kumaris' annual theme for 2025-26, Meditation for World Unity and Trust, in Lucknow tomorrow. On the same day, the President will grace the closing ceremony of the diamond jubilee celebrations of Bharat Scouts and Guides and address its 19th National Jamboree at Lucknow.

**CB/RAHISUDDIEN/0500**

**SHUKLA MP-I 27.11.2025**

**REV. PM SKYROOT**

Prime Minister **Narendra Modi** will inaugurate Indian space startup Skyroot’s Infinity Campus today at 11 AM via video conferencing. He will also unveil Skyroot’s first orbital rocket, Vikram-I, with capability to launch satellites to orbit. The state-of-the-art facility will have around 2 lakh square feet workspace for designing, developing, integrating and testing multiple launch vehicles, with a capacity to build one orbital rocket every month. Skyroot is India’s leading private space company, founded by Pawan Chandana and Bharath Dhaka, both alumni of Indian Institutes of Technology and former scientists of ISRO turned entrepreneurs. In November 2022, Skyroot launched its sub-orbital rocket, Vikram-S, becoming the first Indian private company to launch a rocket to space. The

rapid rise of private space enterprises is a testament to the success of the transformative reforms carried out by the Government in the last few years, reinforcing India's leadership as a confident and capable global space power.

**CB/PIB/0440**

**SKS NP-I 26.11.2025**

**MEA INDO-RUSSIA ANNUAL SUMMIT**

The Ministry of External Affairs today said that the preparations are underway for India India-Russia annual summit as Russian President Vladimir Putin is scheduled to arrive in India this year in December. During the weekly briefing, responding to media queries, MEA spokesperson Randhir Jaiswal said, the dates will be announced soon and that both nations are working hard to strengthen bilateral ties. This comes as last week, External Affairs Minister S Jaishankar met Putin in Moscow ahead of this visit to India to attend the Annual India-Russia Summit, and Jaishankr had also conveyed greetings of Prime Minister Narendra Modi during his visit. The two leaders also shared views on regional and global developments. Earlier this month, the Kremlin also said Russia is actively preparing for President Vladimir Putin's visit to India, expected before the end of the year.

<>**ANI/2301 HRS**

**MN EP-I 26-11-2025**

**REV. COMMONWEALTH-AHMEDABAD**

Ahmedabad has been formally awarded hosting rights of the 2030 Commonwealth Games. The decision was approved by delegates from 74 Commonwealth nations at the General Assembly in Glasgow, United Kingdom. This has paved the way for staging the event second time as New Delhi hosted the game in 2010. The decision also bolstered country's ambition to be an Olympic host in 2036.

Sports Minister Mansukh Mandaviya said the Commonwealth Sport's decision to award the hosting rights of the 2030 Commonwealth Games to Ahmedabad is a prestigious moment for the country as it strives to become a sporting powerhouse by 2047.

President of Commonwealth Sport Dr Donald Rukare said, India brings scale, youth, ambition, rich culture, enormous sporting passion and

relevance.

Ahmedabad, the city which is in the race for olympic hosting rights as well, has upgraded its sports infrastructure on a war footing in the last one decade. Ahmedabad’s vision builds on the momentum of Glasgow 2026 and highlights India’s cultural and sporting strengths. Commonwealth Sport said that the 2030 edition will feature 15 to 17 sports, with the full programme to be finalised next year. The Games aim to unite athletes and communities while celebrating a century of Commonwealth sporting tradition.

**<><><>GAURAV/IANS/PTI/1948 HRS**
**BS EP-1 26/11/2025**

**VP- CWG 2030**

Vice President CP Radhakrishnan expressed happiness over India winning the bid to host the Centenary Commonwealth Games 2030 in Ahmedabad. In a social media post, the Vice-President said that this landmark development reflects the collective strength, talent, and spirit of the nation’s sporting ecosystem. He added that it is a testament to country's growing stature in global sports and the unwavering dedication of nation's athletes, coaches, and administrators. The Vice-President said that hosting the Centenary Games offers a historic opportunity to showcase India’s capabilities, unity, and aspirations on the world stage.

**<><>RAHISUDDIEN/2051**
**BS EP-1 26/11/2025**
**PREZ- SUPREME COURT (EARLY)**

President Droupadi Murmu has said that Constitution of India is country's national epic and following its provisions is everyones' duty. The President said this while addressing the Constitution Day celebrations organized by the Supreme Court in New Delhi today. She emphasized that children should also be made aware about the Constitution.

**<><> Bhanu/ Anand 1808**
**MN EP-I 26-11-2025**

**CABINET DECISIONS**

Cabinet today approved the Scheme to Promote Manufacturing of Sintered Rare Earth Permanent Magnets with a financial outlay of 7 thousand 280 crore rupees. This first-of-its-kind initiative aims to establish six thousand metric tonnes per annum of integrated Rare Earth Permanent Magnet manufacturing in the country. Briefing media in New Delhi this evening, Information and Broadcasting Minister Ashwini Vaishnaw highlighted that Rare Earth Permanent Magnet are one of the strongest types of permanent magnets and are vital for electric vehicles, renewable energy, electronics, aerospace, and defence applications. He added that the scheme will support the creation of integrated manufacturing facilities, involving conversion of rare earth oxides to metals, metals to alloys, and alloys to finished Rare Earth Permanent Magnet.

**(S/B ASHWINI VAISHNAW)**

Driven by the rapidly growing demand from electric vehicles, renewable energy, industrial applications, and consumer electronics, country's consumption of Rare Earth Permanent Magnet is expected to double by 2030. At present, country's demand for Rare Earth Permanent Magnet is met primarily through imports. With this initiative, the country will establish its first ever integrated Rare Earth Permanent Magnet manufacturing facilities. This will generate employment, strengthen self-reliance and advance the nation's commitment to achieve Net Zero by 2070. The total duration of the scheme will be seven years from the date of award, including a two year gestation period for setting up an integrated Rare Earth Permanent Magnet manufacturing facility. The scheme envisions allocating the total capacity to five beneficiaries through a global competitive bidding process.

The Union Minister said that Cabinet has also given its nod to Pune Metro Rail Project Phase-2. He said government has approved Line 4 (Kharadi-Hadapsar-Swargate-Khadakwasla) and Line 4A (Nal Stop-Warje-Manik Baug) under Phase-2 of the Pune Metro Rail Project. Mr Vaishnaw said the project will be completed within five years at an estimated cost of around 9 thousand 857 crore rupees.

**(S/B ASHWINI VAISHNAW)**

**<><>Anand/Ph/Suparna/1627 hrs**

**SHUKLA MP-II 27.11.2025**

**HONG KONG FIRE**

In Hong Kong, death toll in high rise apartment fire at the Wang Fuk Court housing complex in Tai Po district has risen to 44. While 700 people

have been evacuated to temporary shelters, 279 people are still missing. The raging fire sent up a column of flames and thick smoke as it spread quickly on bamboo scaffolding and construction netting that had been set up around the exterior of the housing complex last night. More than 800 firefighters are at the scene trying to tackle the blaze at Wang Fuk Court - with Hong Kong's chief executive John Lee saying the fire is now coming under control. Records show the housing complex consisted of eight blocks with almost 2,000 apartments housing about 4,800 people. Media reports citing officials said, Hong Kong police have arrested three men on suspicion of manslaughter in connection with the fire at the housing complex.

**BBC/CB/NET/0432**

**MN EP-I 26-11-2025**

**EVE. UIDAI - AADHAR DEACTIVATION**

The Unique Identification Authority of India (UIDAI) has deactivated over two crore Aadhaar numbers of deceased individuals as part of a nationwide clean-up effort to maintain the continued accuracy of the Aadhaar database. The Ministry of Electronics and Information Technology said that UIDAI sourced this data from Registrar General of India, States and Union Territories. It added that no Aadhaar number is ever re-assigned to another individual.

The Ministry said that in case of the death of a person, it is essential that his or her Aadhaar number is deactivated to prevent potential identity fraud, or unauthorised usage of such Aadhaar number for availing welfare benefits. Meanwhile, UIDAI has asked Aadhaar number holders to report the death of their family members on myAadhaar Portal after obtaining their death certificate from the death registering authorities. The authority had launched a facility earlier this year named 'Reporting of death of a family member' on the myAadhaar Portal for deaths registered in 25 states and Union Territories presently using Civil Registration System.

**<><>SAMARTH/1602 HRS**